బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

పెద్దమందడిలో కూలీలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

- కాంగ్రెస్ వెంటే కరువు, కాటకాలు
- ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, మే 3: పదేళ్ల బీఆర్ఎస్ పాలన, కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని, కానీ కాంగ్రెస్ వచ్చాక కరువు కూడా వచ్చిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఆయన మార్నింగ్ వాకింగ్ చేస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రజలను కలుసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలను కలిసి ఓటును అభ్యర్థించారు. ప్రజలకు మంచి చేసే నాయకుడు కేసీఆర్ బలపర్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకుందామన్నారు. విద్యావంతుడైన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతు తెలిపి పార్లమెంట్‌కు పంపించాలని సూచించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలు మంత్రి నిరంజన్ రెడ్డితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు విని మోసపోయామని, ఇప్పుడైతే కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేణుయాదవ్, మండల సమన్వయకర్త లక్ష్మారెడ్డి, గ్రామాధ్యక్షుడు సేనాపతి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- సీఎంసభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

ఎర్రవల్లి చౌరస్తా, మే 3 : సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్గొద్దని మంత్రి జూపల్లి తెలిపారు. ఈ సందర్భంగా మే 5న ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించనున్న సీఎం సభ ప్రాంగణాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సభకు ఆల్ఇండియా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతున్న సందర్భంగా సభా ప్రాంగణంలో కార్‌పార్కింగ్, నీటి వసతి, సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎస్పీ రితిరాజ్ 10 పటాలం కమాండెంట్ సాంబయ్యతో కలిసి హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీసర్పం చ్ రవి, శ్రీనివాసులు, వెంకటేశ్, శ్యామ్, నారాయణ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సీఎం రేవంత్ రోడ్‌షో

కొత్తకోట, మే 3: మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా కొత్తకోటలోని శనివారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హెలీప్యాడ్ స్థలంతోపాటు చౌరస్తాలోని రోడ్‌షో, సభాస్థలాన్ని ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. శనివారం సాయంత్రం 4గంటలకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, అరవింద్‌రెడ్డి, బాబన్న, శ్రీనివాసులు, కర్ణాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గోకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్,మే 3 : జొన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన గన్నీ బ్యాగులు కొరత లేకుండా చూడాలని మార్క్‌ఫెడ్ అధికారులను ఎమ్మెల్యే విజయుడు కోరారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పడకుండా బ్యాగుల కొరత లేకుండా తగినన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు. రాజోలి మండలంలో కొనుగోలు కేంద్రంలో బ్యాగుల కొరత ఉన్నట్టు రైతులు తన దృష్టికి తెచ్చినట్టు చెప్పారు. దళారీ వ్యవస్థను రూపుమాపి రైతులకు మేలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

నీట్‌పరీక్షకు ఏర్పాట్లు పుర్తి..

నీట్‌పరీక్షా కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కోఆర్డినేటర్ వెంకటేశ్వరావు

ఎర్రవల్లి చౌరస్తా, మే 3 : మండల కేంద్రంలో నీట్ పరీక్షకు తగిన ఏర్పాట్లు చేశారు. సరస్వతి పాఠశాలలో ఆదివారం రోజు జరగనున్న నీట్ యూజీ –2024కు గానూ గద్వాల జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఎర్రవల్లి సరస్వతి పాఠశాలలో 200 మంది అభ్యర్థులు, అలంపూర్ మాంటీస్సోరీ పాఠశాలలో 312, వడ్డేపల్లి శాంతినగర్ రాఘవేంద్ర పాఠశాలలో 288 మంది, వీరాపురం ఎస్.ఆర్ విద్యానికేతన్ పాఠశాలలో 312 మొత్తం 1,112 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు ప్రిన్సిపాల్, గద్వాల నీట్ యూజీ ఎగ్జామ్ కో–ఆర్డినేటర్ వెంకటేశ్వరావు తెలిపారు. ఆదివారం రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5: 20 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

కొత్తకోట, మే 3: వలస కూలీల వడదెబ్బలను నివారించుకునేందుకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమడబాకుల ఉప ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమడబాకులలో పరిసరాల పరిశుభ్రతతోపాటు వేసవిలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఎక్కువ ద్రవపదార్థాలు తీసుకోవడం, ఎండ తీవ్రత ఉన్నందున నీడపాటున ఉండాలన్నారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, గర్భిణుల సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అమడబాకులలో పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

నిరంతరశ్రమతో లక్ష్యాలు సాధించాలి

వడ్డేపల్లి, మే 03 : విద్యార్థులు నిరంతర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్ అన్నారు. శాంతినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అపార అవకాశాలు వున్నాయని వాటిని సాధించడానికి చక్కటి ప్రణాళికతో నిరంతర శ్రమతోఅనుకున్న లక్ష్యాలను సాధించి తల్లితండ్రులకు, కళాశాలలకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ శివనారాయణ, ఏడుకొండలు, అధ్యాపకులు జీవ జయరాజు, వెంకటేష్, రాఘవేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపాధిపనులు

అయిజరూరల్, మే 3 : ఉపాధిహామీ పనులు మండలంలో జోరుగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని సంకాపురంలో ఉపాధిపనులను టెక్నికల్ అసిస్టెంట్ అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు పలు సలహాలు సూచనలు చేశారు. ఎండలు అధికంగా ఉండడంతో ఉదయం వేళల్లోనే వెళ్లాలని సూచించారు. ఆయనవెంట ఫీల్డ్‌అసిస్టెంట్ ఉత్తనూరయ్య, సీనియర్‌మేటీ నాగరాజులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియ చేయడమేమనగా, నాక్లయింట్ Narsimulu Owner is Jayasri W/o Narsimulu తన స్వంత ఇంటి నుండి జిరాక్స్ చేయించుటకు వెళ్ళుచుండగా తన ఒరిజినల్ డ్యాకుమెంట్ వీలునామ డాక్యుమెంట్ నెంబర్ III 14/95, Dt: 24-06-1995 for the property H.No.4-5-32/1, Gadwal క్రింద పడిపోయినది. దీనికై చాలా వెతకడము జరిగినది. కాని దొరకలేదు . ఎవరికైన పై తెలిపిన డాక్యుమెంట్ దొరికినచో నాకు తెలియజేయగలరు.

LAKSHMIKANTHA RAO
Advocate
1-4-143, Newtown, Mahabubnagar
Cell:9963496602

డ్రైనేజీ పూడ్చివేతపై వివాదం

ఉండవెల్లి, మే 3 : మండలంలోని బొంకూరులోని నెహ్రూపేటకాలనీలో డ్రైనేజీకాల్వ పూడ్చివేతపై వివాదం నెలకొన్నది. పంచాయతీ కార్యదర్శి రజియా సుల్తానా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాలనీకి చెందిన 10 మంది డ్రైనేజీ కాల్వవల్ల ఈగలు, దోమలతో పాటు ఇతర వ్యక్తులు పైపులైన్ ద్వారా మురుగునీరు పారుతుండంతో ఇబ్బందులు గురవుతున్నట్లు ఫిర్యాదు చేశారు. సంబంధిత వ్యక్తులకు మూడునోటీసులు జారీ చేసినా మారకపోవడంతో కార్మికులతో కలిసి పూడ్చివేతకుసిద్ధం చేశారు. వివాదం తీవ్రం కావడంతో అధికారుల పనులు నిలిపివేసినట్లు పేర్కొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

గట్టు, మే 3: స్థానిక కస్తూర్బా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌వో గుంటి గోపిలత ప్రకటనలో కోరారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు కళాశాలలో అవకాశం ఉందని తెలిపారు.

కరువు పోవాలంటే.. కారు రావాల్సిందే

- మాజీ ఎమ్మెల్యేలు బీరం, ఆల
- జోరుగా బీఆర్ఎస్ ప్రచారాలు

వల్లభాపురంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం

కొత్తకోటలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

వీపనగండ్ల, మే 3: మాయమాటలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని.. కరువు పోవాలంటే గ్రామాలభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న బీఆర్ఎస్ బలపర్చిన నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కొల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి మండలంలోని సంపట్రావుపల్లి, వల్లభాపురం, వల్లభాపురంతండాల్లో పర్యటించి కారు గుర్తుకు ఓటు వేసి నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయులుగౌడ్, మల్లయ్య పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీ గెలుపే లక్ష్యం

పాన్‌గల్, మే 3: నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని రేమద్దుల, కిష్టాపూర్‌తండా, గోప్లాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించిమాట్లాడారు. సమావేశంలో మాజీ స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి : ఆల

కొత్తకోట, మే 3: అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మీరాసిపల్లికి చెందిన బీఆర్ఎస్ నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ హామీలను విస్మరించిందని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పని చేశారని, సమావేశంలో అయ్యపురెడ్డి, కృష్ణయ్య, పాల్గొన్నారు.

తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్

వనపర్తి, మే 3: కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణను కాపాడేది ఒక్క కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీయేనని ఆ పార్టీ అధికార ప్రతినిధి వాకటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 31 వవార్డు బసవన్న గడ్డ, కేడీఆర్‌నగర్, రామ్‌నగర్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా పట్టణాధ్యక్షుడు రమేశ్‌గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణలో ఈ పదేండ్లలో వందేండ్లకు సరిపడా అభివృద్ధిని కేసీఆర్ చేశాడన్నారు. కానీ కాంగ్రెస్ అనుకోని పరిస్థితుల్లో ప్రజలకు 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి కేసీఆర్ చేసిన అభివృద్ధి ఫలాలను చేరిపేసే కుట్ర సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నాడన్నారు. కారుగుర్తు ఓటు వేసి గెలిపిస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మరింత ప్రగతి పథంలోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పరంజ్యోతి,కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్నయాదవ్, మున్సిపాల్ కో ఆప్షన్ సభ్యులు గులాంఖాదర్‌ఖాన్, ఇమ్రాన్, నీలస్వామి, తిరుమల్, రహీం, గిరి, శ్రీనివాసులు, జోహెబ్, రమేశ్, సుబ్బు, సునీల్, దానేలు, మునికుమార్, గోపాల్, తిరుపతయ్య, రామస్వామి, నిరంజన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీని గెలిపించాలి

వీపనగండ్ల, మే 3: పరిపాలనపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి, విద్యావంతుడు బీఆర్ఎస్ బలపరచిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయమే లక్ష్యంగా కృషిచేయాలని స్వేరో మండల ఇంచార్జి రామకృష్ణ అన్నారు. శుక్రవారం పుల్గర్‌చర్లలో పర్యటించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.

కాంగ్రెస్ కురిలత్వం ప్రజలకు తెలుసు :

కొత్తకోట, మే 3: 65ఏండ్లు పాలించిన కాంగ్రెస్ రైతులు, ప్రజలను కష్టాల్లోకి నెట్టిందని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాచారంపేట, పామాపురం, నాటవెల్లి, రామానంతపురంలో ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, గోవిందునాయుడు, విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదు

ఆత్మకూరు, మే 3: ఆరు గ్యారెంటీల మాట దేవుడెరుగు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే దిక్కులేదని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ మాజీ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని, పీఏసీసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్యారెంటీల అమలులో విఫలం

పెబ్బేరు, మే 3: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజల కిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో అధికార కాంగ్రెస్ పార్టీ విఫలమైందని మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి అన్నారు. శుక్రవారం శాఖాపురం, తోమాలపల్లెలోని కూలీల వద్దకెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్, మండలాధ్యక్షుడు రాములు పాల్గొన్నారు.

పెబ్బేరు మున్సిపాలిటీలో..

బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్న ఎల్లారెడ్డి, విశ్వరూపం, నాగిరెడ్డి, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయం

మదనాపురం, మే 3: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, వెంకటేశ్ యాదవ్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- గద్వాల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన

గద్వాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 3: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సంతోష్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గద్వాల సెగ్మెంట్ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను పరిశీలించారు. అనంతరం పోలింగ్ రిజిస్ట్రేషన్ ఓటర్లు, రిజిస్ట్రేషన్ రిజిష్టర్లు, ఓటింగ్ సరిళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శుక్రవారం నుంచి మే8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటింగ్ పక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు, ఆర్డీవో రాంచందర్ పాల్గొన్నారు.

హోంఓటింగ్‌లో వయోవృద్ధులు, దివ్యాంగులు

వనపర్తి, మే 3: జిల్లాలోని వయోవృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని పరిస్థితిలో ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయంతో ఇంటివద్దనే ఓటింగ్ వేసేందుకు అవకాశం కల్పించినందుకు ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రారంభమైన హోం ఓటింగ్‌పై కలెక్టర్ వివరిస్తూ.. హోం ఓటింగ్ ప్రక్రియ ఈనెల 3తేదీ నుంచి ప్రారంభమై 8తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. హోంఓటింగ్‌కు మొత్తం 269 మంది ఓటర్ల దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ సజావుగా ఇంటి వద్దనే ఓటు వే సేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 8పోలింగ్ బృందాలను ఏర్పాటుచేసి ఏడుమండలాల్లోని ఇంటికెళ్లి ఓటువే యించే విధంగా రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేయించామన్నారు.

ఇంటివద్దే ఓటు వేసినందుకు సంతోషం

శుక్రవారం ఉదయం వనపర్తిలోని గాంధీనగర్ 8వ వార్డులో నివాసముంటున్న దివ్యాంగురాలు మాధవి ఇంటింకి హోంఓటింగ్ సిబ్బంది వచ్చి ఓటు వేయించుకోవడంపై సంతోషం వ్యక్తం చేసింది. తాను నడవలేని, కూర్చోలేని స్థితి లో ఓటు వేయలేని పరిస్థితిలో ఎన్నికల కమిషన్, జిల్లా యంత్రాంగం చొరవతో నా ఇంట్లోనే నాకు నచ్చిన అభ్యర్థి కి ఓటు వేయడం సంతోషంగా ఉందని తెలిపింది.

380 అదనపు బ్యాలెట్ యూనిట్లు సిద్ధం

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో 19మంది అభ్యర్థులు పోటీలో నిలిచినందున అదనంగా 380 బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ పూర్తి సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పజెప్పినట్లు ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాం నుంచి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్లను క్లోజ్డ్ కంటైనర్‌లో పోలీసు భద్రతతో చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్‌కు తరలించారు. అనంతరం కలెక్టర్ వివరిస్తూ నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి 19మంది అభ్యర్థులు బరిలో ఉన్న నేపథ్యంలో అదనపు బ్యాలెట్ యూనిట్లు పెట్టాల్సిన అవసరం ఏర్పడినందన్నారు. వీటిని వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్ పూర్తిచేసి అధికారులకు అప్పజెప్పామన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు

అదనపు యూనిట్లకు ర్యాండమైజేషన్

గద్వాల, మే 3: గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 20మంది ఉన్నందున అదనంగా 888 బ్యాలెట్ యూనిట్లు అవసరం కాగా అవసరం మేరకు ర్యాండమైజేషన్ నిర్వహించామన్నారు. గద్వాల నియోజకవర్గానికి 378బీయూ, అలంపూర్ నియోజకవర్గానికి 363 బ్యాలెట్ యూనిట్లు మొత్తం 741 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన బ్యాలెట్ యూనిట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆధీనంలో రిజర్వ్ చేశామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో 240మంది ఓటింగ్

వనపర్తి, మే 3: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అత్యవసర సేవలు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది 8కౌంటర్లలో మొత్తం 240 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. హోం ఓటింగ్‌లో మొదటి రోజు దివ్యాంగులు 40 మంది, 85ఏండ్లు పైబడిన ఓటర్లు 75మంది ఓటు వేసినట్లు తెలిపారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

ఇటిక్యాల, మే 3 : ఎండలు ఎక్కువగా ఉండడంతో గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని జెడ్పీటీసీ హన్మంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ స్నేహా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు రంగారెడ్డి, ఎంపీడీవో మహ్మద్ మొహియుద్దీన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు రాకుండా చూడాలి

గద్వాల రూరల్, మే 3: రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతుండడంతో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దామోదర్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈవో సురేశ్, ఎంపీఈవో చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పెబ్బేరు, మే 3: శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురంలో చెట